


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**ఆదివారం** జూన్ 02 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం – వసంత
ఋతువువైశాఖ మాసం – బహళ పక్షంతిథి:ఏకాదశి రా1.29
వరకువారం:ఆదివారం(భానువాసరే)నక్షత్రం:రేవతి రా12.54
వరకుయోగం:ఆయుష్మాన్ఉ11.46 వరకు
కరణం:బవ మ2.40 వరకుతదుపరి బాలువ రా1.29
వరకువర్జ్యం:మ1.42 – 3.11దుర్ముహూర్తము:సా4.43 –
5.35అమృతకాలం:రా10.39 – 12.09
రాహుకాలం:సా4.30 – 6.00
యమగండ/కేతుకాలం:మ12.00 – 1.30
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 233 వైఎస్ఆర్/కడప ఆదివారం 02 జూన్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 233 YSR/KADAPA Sunday, 02 June 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# వారు తిరస్కరణ మోడ్‌లో ఉన్నారు: భాజపా

దిల్లీ: జూన్ 01 (తరణం బ్యూరో)ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై వివిధ టీవీ ఛానెళ్లు పెట్టే చర్చా కార్యక్రమాల్లో పాల్గొనకూడదని కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసందే.దీనిపై భాజపా() స్పందించింది. జూన్ 4న కూడా ఆ పార్టీ నేతలు తమ బంకర్లలో ఉండటం మంచిదని ఎద్దేవా చేసింది.''తమ ముందు ఘోరపరాజయం ఉ ఒదని కాంగ్రెస్‌కు తెలిసిపోయింది. ఏ ముఖంతో ప్రజలు, మీడియాను ఎదుర్కొంటుంది?అందుకే ఎగ్జిట్ పోల్స్‌నుంచి పారిపోతోంది. ఎగ్జిట్ పోల్స్ కొత్తగా వస్తున్నవేమీ కాదు. వారికి ఓటమి గురించి ఏం మాట్లాడాలో అర్థంగాక, వాటిని బహిష్కరిస్తున్నారు. రాహుల్ గాంధీ ఆ పార్టీ పగ్గాలు తీసుకున్న దగ్గరి నుంచి వారు తిరస్కరణ మోడ్‌లో ఉన్నారు. భాజపా కూడా ఎన్నో పరాజయాలు చూసింది. కానీ ఎన్నడూ మీడియా, ఎగ్జిట్ పోల్స్‌ను బాయ్‌కాట్ చేయలేదు. ఆ పార్టీ నేతలకు నేనొక విషయం చెప్పాలనుకుంటున్నాను. పారిపోకుండా, ఓటమిని ఎదుర్కోండి. ఆత్మపరిశీలన చేసుకోండి" అని భాజపా అగ్రనేత అమిత్ షా సూచించారు.భాజపా నేత అమిత్ మాలవీయ స్పందిస్తూ.. "ఏడో దశ పోలింగ్ సందర్భంగా కాంగ్రెస్ చేతులెత్తేసింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాల కంటే ఫలితాలు మరింత కఠినంగా ఉండే ఉ ఒడొచ్చు. కాబట్టి జూన్ 4న కూడా కాంగ్రెస్ నేతలు వారి బంకర్లలో ఉండటం మంచిదనుకుంటా" అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. శుక్రవారం పవన్ ఖేడా మాట్లాడుతూ.. ఎగ్జిట్ పోల్స్‌పై చర్చా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పాల్గొనబోదు. చర్చ



ద్వారా ఏదోఒక కచ్చితమైన విషయాన్ని ప్రజలకు చేరవేయాలి. అందుకే జూన్ 4 తర్వాత జరిగే చర్చల్లో కాంగ్రెస్ పాల్గొంటుంది" అని చెప్పారు. ఎవరు ఎన్ని చర్చలు పెట్టినా ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓటర్ల నిర్ణయం మాత్రం మారదని, అలాంటప్పుడు టీఆర్పీ రేటింగ్‌ల కోసం ఊహాగానాలు ప్రచారం చేయడం ఎందుకుని ప్రశ్నించారు. జూన్ 4న ఫలితాల్లో విజయం ఎవరిదో తేలుతుందన్నారు.

# విజయవాడలో డయేరియా మరణాలు ఆందోళనకరం:

## చంద్రబాబు



విజయవాడ: జూన్ 01 (తరణం బ్యూరో)నగరంలో డయేరియా మరణాలు ఆందోళనకరమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. విజయవాడలో డయేరియాతో వారం రోజుల వ్యవధిలో 9 మంది చనిపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ యంత్రాంగం వెంటనే సమస్యపై దృష్టి పెట్టాలని కోరారు. కలుషిత నీటితో ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చిందన్నారు. డయేరియాతో కాకుండా ఇతర అనారోగ్య కారణాలతో వీరంతా చనిపోయారని అధికారులు చెప్పడం సరికాదన్నారు. కలుషిత నీటి గురించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

# తెలంగాణలో 10వేల మంది సిబ్బందితో ఓట్ల లెక్కింపు:

## సీఈవో వికాస్‌రాజ్

హైదరాబాద్: జూన్ 01. (తరణం బ్యూరో)కౌంటింగ్ కేంద్రాల వద్ద నాలుగు అంచెల భద్రత ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కౌంటింగ్ కేంద్రంలో ఉండే ఏజెంట్లు, సిబ్బంది సెల్‌ఫోన్లు వినియోగించేందుకు అనుమతిలేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లవద్దని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ఠ భద్రత

ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు.పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 276 టేబుళ్లు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు, 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని తెలిపారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో, అత్యల్పంగా 13 రౌండ్లలో లెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో 2,400 మందికి పైగా మైక్రో



అబ్జర్వర్లు ఉంటారని వికాస్‌రాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10వేల మంది సిబ్బంది పాల్గొంటారని వివరించారు.

# గవర్నర్‌ను కలిసిన సీఎం రేవంత్.. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానం..



హైదరాబాద్: జూన్ 01. (తరణం బ్యూరో)గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆయన్ను ఆహ్వానించారు.ఈ వేడుకలను జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ హాజరు కానున్నారు.మరోవైపు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. జూన్ 2న ఉదయం పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు.

# ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు...

## అత్యవసర ల్యాండింగ్

ముంబై: జూన్ 01. (తరణం బ్యూరో)చెన్నై నుంచి ముంబయి బయల్దేరిన ఇండిగో విమానాని కి బాంబు బెదిరింపు కలకలం సృష్టించింది. దీంతో వెంటనే విమానాన్ని ముంబయిలో అత్యవసర ల్యాండింగ్ చేశారు.వారం రోజుల వ్యవధిలో ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడం ఇది రెండోసారి.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం 6.50 గంటలకు 172 మంది ప్రయాణికులు, సిబ్బందితో చెన్నై నుంచి ఇండిగో విమానం ముంబయికి బయల్దేరింది. కొద్దిసేపటికి విమానంలో బాంబు ఉందనే బెదిరింపు కాల్స్ వచ్చాయి. విమానంలో ఓ రిమోట్ సైతం లభ్యమైంది. వెంటనే స్పందించిన పైలట్లు ముంబయి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కి సమాచారం అందించి అత్యవసర ల్యాండింగ్ కోసం అభ్యర్థించారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యే సమయానికి ముంబయి విమానాశ్రయ అధికారులు ఫైర్ టెండర్లు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. ప్రయాణికులను క్షేమంగా దించేశారు. అనంతరం రంగంలోకి దిగిన బాంబు స్క్వాడ్ సిబ్బంది.. విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. విమాన్ని టెర్మినల్ ప్రాంతంలో ఉంచినట్లుగా అధికారులు తెలిపారు. ఇదే విధంగా గత వారం దిల్లీ నుంచి వారణాసికి వెళ్లనున్న




ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానం టేకాఫ్ కాకముందే ఈ బెదిరింపు రావడంతో అప్రమత్తమైన అధికారులు విమానం ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ల ద్వారా దిల్లీ విమానాశ్రయంలో ప్రయాణికులను దించారు.

# ముగిసిన ప్రధాని మోదీ 45 గంటల ధ్యానం



కన్యాకుమారి: జూన్ 01. (తరణం బ్యూరో) ప్రధాని మోదీ కన్యాకుమారిలో చేపట్టిన 45 గంటల ధ్యానం శనివారం(జూన్1)మధ్యాహ్నం ముగిసింది. మే 30వ తేదీ సాయంత్రం లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత మోదీ కన్యాకుమారి చేరుకుని అక్కడి వివేకానంద మెడిటేషన్ సెంటర్ వద్ద ధ్యానంలోకి వెళ్లారు.ధ్యానం ముగిసిన తర్వాత వివేకానంద ధ్యాన మందిరం నుంచి మోదీ బయటికి వచ్చారు. ధ్యానం సమయంలో మోదీ కేవలం ద్రవరూప ఆహారం ద్రాక్ష రసం, కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకున్నారు. కాగా, వివేకానంద ధ్యాన మందిరంలో ఫొటోలకు అనుమతి లేనపుడు మోదీ ధ్యానం చేస్తున్న ఫొటోలు బయటికి ఎలా వచ్చాయనే అంశం వివాదాస్పదమైంది. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్‌సింగ్ విమర్శలు గుప్పించారు. మోదీకి ఎలాంటి రూల్స్ వర్తించవా అని సోషల్‌మీడియా వేదికగా ప్రశ్నించారు.

# కౌంటింగ్ రోజున మద్యం షాపులు బంద్:

## సీఈవో వికాస్‌రాజ్

హైదరాబాద్: జూన్ 01 (తరణం బ్యూరో)కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందని.. ఈసీ రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) వికాస్ రాజ్ హెచ్చరించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఈసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు.కౌంటింగ్ రోజున మద్యం షాపులు బంద్ అవుతాయన్నారు. తెలంగాణలో కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీఈవో తెలిపారు. జూన్ 4న ఉ దయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని సీఈవో వెల్లడించారు.34 కేంద్రాల్లో కౌంటింగ్ జరుగుతుందని.. 120 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం 19 కౌంటింగ్ హాల్స్ సిద్ధం చేశామన్నారు. 12 కేంద్ర బలగాలతో కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని సీఈవో పేర్కొన్నారు.



02.06_Thur-Tharanam 1-8.qxd 6/1/2024 8:00 PM Page 2



# ఘనంగా ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు



రాజంపేట జూన్1 (తరణం ప్రతినిధి) రాజంపేటలోని వైబియన్ పల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ వినాయక అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవం (జయంతి) సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆకు పూజ వడమాల పూజ నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు అప్పలాచారి భక్తులకు ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. మహిళలంతా కలిసి హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. అనంతరం భక్తులందరికీ అల్పాహారం ఆలయ ధర్మకర్త పోతు గుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

# ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

ఒంటిమిట్ట జూన్ 1 తరణం విలేఖరి కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో హనుమజ్జయంతి వేడుకలను వివిధ హనుమంతుని దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఒంటిమిట్టలోని సంజీవరాయ స్వామి దేవస్థానం, ఒంటిమిట్ట చెరువు కట్ట పైన కొలువుదీరిన ఆంజనేయ దేవాలయం, మంగంపేట వద్ద ఉన్న ఆంజనేయుడు ఆలయం, పెద్దకొత్తపల్లి లో నెలకొన్న ఆంజనేయ దేవాలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవాలయాలలో శుద్ధిచేసి ఆంజనేయునికి అభిషేకాలు పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా హనుమజ్జయంతి సందర్భంగా ఆకు పూజలను అర్చకులు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. భక్తులు స్వామి వారికి కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి నైవేద్యంగా హనుమకు ఎంతో ప్రీతి పాత్రమైన అరటి పళ్ళు, వడపప్పు , పానకం, బెల్లం , శనగలు , బూంది తదితరాలు సమర్పించారు. అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. హనుమజ్జయంతి విశిష్టత:హిందూ మత విశ్వాసాల ప్రకారం హనుమంతుని ఆరాధనకు మంగళవారం, శనివారం విశేషమైనవి. అలాగే హనుమజ్జయంతిని కూడా హనుమాన్ భక్తులు పెద్ద పండుగలా జరుపుకుంటారు. హనుమజ్జయంతి మంగళవారం కానీ, శనివారం కానీ వస్తే ఆ రోజును ఎంతో పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారు. ఏడాదికి రెండుసార్లు జరుపుకునే హనుమజ్జయంతి పర్వదినాన్ని ప్రతి ఏడాది చైత్రమాసంలో, వైశాఖ మాసంలో ఘనంగా జరుపుకుంటారు. వైశాఖ మాసంలో హనుమజ్జయంతి శనివారం రావడంతో ఈరోజును శుభప్రదమైనదిగా పండితులు చెబుతున్నారు. సీతమ్మను రావణుడు అపహరించినప్పుడు సీతాన్వేషణకై లంకకు బయలుదేరిన హనుమంతుడు సీతమ్మను వెతుకుతూ అశోకవనంలో సీతాదేవిని చైత్రమాసం, చిత్రా నక్షత్రం, పౌర్ణమి , మంగళ వారం రోజున కనుగొన్న ఆనందంలో హనుమంతుడు అశోక వనాన్ని ధ్వంసం చేసి, రావణ సైనికులను హతమార్చగా, రావణాసురుని సైన్యం హనుమంతుని తోకకు నిప్పంటించడంతో హనుమంతుడు సగం లంకను



దహనం చేస్తాడు. హనుమంతుడు రావణ సైన్యంపై విజయం సాధించినందుకు గుర్తుగా ఆ రోజును హనుమాన్ జయంతిగా జరుపుకుంటారు. ఇది ప్రతి ఏటా ఏప్రిల్లో వస్తుంది.అసలైన హనుమజ్జయంతి ఇదే!నిజానికి వైశాఖ మాసం బహుళ పక్షంలో వచ్చే దశమి, పూర్వాభాద్ర నక్షత్రం రోజునవచ్చే హనుమజ్జయంతి సాధారణంగా ప్రతి సంవత్సరం మే నెల చివరిలో కానీ, జూన్ మొదటి వారంలో కానీ వస్తుంది. పురాణాల ప్రకారం శనివారమే అసలైన హనుమజ్జయంతి. హనుమంతుడు పై ఉన్న ఏకైక ప్రామాణికమైన పుస్తకం పరాశర సంహితలో కూడా ఈ విషయం నిర్ధారించారు. దీని ప్రకారం ప్రతి సంవత్సరం ఒకసారి మాత్రమే అది మే చివరి వారంలో లేదా జూన్ మొదటి వారంలో హనుమంతుడు జయంతి ఉత్సవాలు జరుపుకోవాలి. ఈ రోజే అసలైన హనుమంతుని జయంతి.

# లింగంపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



సిద్ధవటం జూన్ 01(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) లింగంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయ,శ్రీ అన్నపూర్ణాదేవి సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి వేద పండితులు, వేద మంత్రోచ్ఛారణ నడుమ ఆలయ ప్రాంగణంలో హెూమము నిర్వహించారు. వివిధ కలిశపూజలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు వివిధ స్వచ్ఛంద సంస్థలు వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లింగపల్లె గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా అందరి సహకారంతో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఒక పండుగ వాతావరణం లో మండలంలోని చుట్టుపక్కల ప్రాంతం వారు ఇతర ప్రదేశాల వారు స్వామివారి సేవలో పాల్గొని జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంగళివాండ్లపల్లె, కడపాయ పల్లె గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని 101 కొబ్బరి కాయలు కొట్టి పూజలు

సిద్ధవటం జూన్ 01(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని కూటమి నాయకులు కార్యకర్తలు కనుమలోపల్లిలో వెలసిన శ్రీ మందగిరి శనేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. రాజంపేట నియోజకవర్గం నుండి ఎన్డీఏ కూటమి అభ్యర్థులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,సుగవాసి బాలసుబ్రమణ్యంలు అఖండ మెజార్టీతో గెలుపొందాలని శనివారం మందగిరి శనీశ్వర ఆలయంలో శని గ్రహ దోష పూజలు ఘనంగా నిర్వహించారు శనీశ్వరునికి తైలాభిషేకం పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల తో ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన రాష్ట్ర నాయకులు పవన్ కళ్యాణ్ ల నామ గోత్రాల పైన పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ పవిత్రమైన శనివారం రోజున సిద్ధవటం మండల ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని శని గ్రహ దోష పూజలు,101 కొబ్బరికాయలు కొట్టడం జరిగిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ ప్రభుత్వం రావాలని గత ఐదు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం దివాలా కోరు కొట్టిందని రాష్ట్రానికి పట్టిన శని పోవాలని కొత్త ప్రభుత్వం రావాలని ఆయన అన్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక నియంతన పరిపాలన కక్ష సాధింపు రాష్ట్ర ప్రజలందరూ గమనించారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, కార్యదర్శి నాగమునిరెడ్డి ఉమ్మడి కడప జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య తెలుగుదేశం పార్టీ నేత కాడే చెంచయ్య నాయుడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి సలహా కమిటీ మెంబర్ మల్లు వెంకట సుబ్బారెడ్డి వాణిజ్య రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు పార్లమెంట్ వాణిజ్య విభాగపు కార్యదర్శి ఎన్ఆర్ఐ చలపాటి చంద్ర, రాజంపేట నియోజకవర్గ యువ నాయకుడు రాజా నాయుడు అసెంబ్లీ కార్యదర్శి



రామ్మోహన్ నాయుడు మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ బీసీ సెల్ ఆర్గనైజ్ సెక్రెటరీ పొట్ట శివ, తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగభూషణం పార్లమెంట్ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జింక శివ, ముస్లిం మైనార్టీ మండల నేత మహబూబ్ బాషా( బాబి ) కొండు విజయ్ బండి ఓబులేసు ఎద్దుల శ్రీనివాసులు బిజెపి మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి తదితర ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు

# దక్షిణ ముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



సిద్ధవటం జూన్ 01(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) హనుమాన్ జయంతి పురస్కరించుకుని కడప చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లిలో వెలసిన శ్రీ దక్షిణాముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపకుడు లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్వామి వారికి ఆకుపూజ, గణపతి హెూమం, లక్ష్మీ హెూమం, నవగ్రహ హెూమం పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు రవి, పుత్తా యల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఖరీఫ్ సాగుకి మండలం లో 1500 క్వింటాళ్ళు విత్తనపు కాయలు పంపిణీ పూర్తి.

**రానున్న రెండు రోజుల్లో మిగిలిన రైతులందరికి అందజేస్తాం.**

**లేపాక్షి రకం విత్తనాలు రాగానే నమోదు చేసుకొన్న వారికి అందిస్తాం.**

**మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్.**

మదనపల్లి జూన్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం లో ఇప్పటి వరకు 1500 క్వింటాళ్ళు విత్తనపు వేరు శనగ కాయలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక ఇండస్ట్రీయల్ ఎస్టేట్ నందు ఆర్బికే గోడౌన్ లో నిల్వచేసిన విత్తనపు కాయలను రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ మాట్లాడుతూ 73 క్వింటాళ్లు కొత్త రకం లేపాక్షి విత్తనాలు రాగానే నమోదు చేసుకొన్న వారికి అందిస్తామని పేర్కొన్నారు. ఖరీఫ్ లో రైతులు వేరుశనగ పంట సాగులో మెలుకువలు పాటించి అధిక దిగుబడులు సాదించాలని సూచించారు. ప్రతి రైతు విత్తనాలు వేసే సమయం లో మొలక శాతం అధికంగా ఉండటానికి గాను విత్తన శుద్ధి మందు ను కలిపి వేసుకో వాలన్నారు. అదే క్రమంలో పంట లోకి బయట నుండి నష్టం కలిగించే పురుగులు లోనికి రాకుండ ఉండటం కోసం జొన్న, మొక్క జొన్న ఐదు సాళ్ళు కంచె పంటగా వేసుకోవాలన్నారు. అంతే కాకుండా వేరుశనగ సాగు లో నష్ట నివారణకు గాను అంతర పంటగా కంది, పెసలు, మినుములు, ఆముదం, వంటి వేసుకొంటే ఆదాయం గడించ డానికి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే కేరళ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించడం జరిగిందని త్వరలోను రాయలసీమ కి చేరువ కానున్నాయన్నారు. ఈ నెల 15 వ తేది నుండి వేరుశనగ పంట సాగుకు అనువైన సమయం అన్నారు. కావున ఒక ఎకరం చేనులో 60 కిలోల కాయలు ఒల్చి విత్తనాలు సిద్ధం చేసుకోవాలని



సూచించారు. ముఖ్యం గా రైతులు చేను వాలుకు అడ్డంగా దుక్కులు చేసుకోవాలని, ఆలా చేసుకొంటె వర్షపు నీరు భూమి లోకి ఇంకి తేమ శాతం పెరుగు తుందన్నారు. అలాగే ఎకరానికి మూడు టన్నులు పశువులు ఎరుపు లేదా సేంద్రియ ఎరవు వేసుకొంటే భూమి సారవంతమై అధిక దిగుబడులు సాదించవచ్చునని చెప్పారు. విత్తనాలు సీడ్ డ్రిల్ల్ యంత్రం ద్వారా వేసుకొంటే ఖర్చు తగ్గి విత్తనాలు సరైన లోతులో సరైన పద్దతిలో పడుతాయని సూచించారు.

# ఉచిత ఆన్లైన్ కోచింగ్ ముగింపు సమావేశం

(విశాఖపట్నం.జూన్01,తరణం ప్రతినిధి)స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో గత నెల మే 1వ తారీఖు నుంచి మే 31 వరకు 30 రోజులపాటు ఏ పి పి జి సి ఈ టి ప్రవేశ పరీక్ష కొరకు డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ శిక్షణ తరగతులు నిర్వహించారు,ఈ శిక్షణ ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అనేకమంది విద్యార్థులు ఈ శిక్షణా తరగతులో పాల్గొని లబ్ధి పొందారని చెప్పారు.రిసోర్స్ పర్సన్స్ గా రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించి విద్యార్థులకు అనేక విషయాలపై బోధనా తరగతులు నిర్వహించారని చెప్పారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ పి పద్మప్రియ వ్యవహరించారు. ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ కె రవిబాబు,ఆంగ్ల విభాగ అధిపతి డాక్టర్ ఆర్.రాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు చాలా ఉపయోగ మైందని అన్నారు.శిక్షణ పొందిన విద్యార్థులు తమ పరీక్ష ప్రిపరేషన్ లో ఈ శిక్షణా తరగతులు చాలా కీలకంగా ఉన్నాయని మంచి ర్యాంకు సాధించేందుకు బాగా ఉపయోగపడుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఆంగ్ల విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎస్ వి రామారావు,డాక్టర్ సి వి ఎస్ రవీంద్రనాథ్,టి రామకృష్ణ సంస్కృత



విభాగాధి పతి డాక్టర్ పి.ఉమా మహేశ్వర రావు ఇతర జిల్లాల నుంచి అనేకమంది ఆంగ్ల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హత్య..?ఆత్మహత్య...



నెల్లూరు జూన్ 01(తరణం బ్యూరో )గూడూరు పట్టణ సమీపంలోని నెల్లటూరు ప్రాంతంలో ఉన్న నిర్జీవ ప్రదేశంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని పోలీసులు గుర్తించారు.ఈ మేరకు మృత దేహాన్ని శవ పంచనామా నిమిత్తం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి గా పోలీసులు కేసు నమోదు చేశారు.గూడూరు పట్టణ సమీపంలోని నెల్లటూరు ప్రాంతంలో 50ఏళ్ళ వయసు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పరిశీలించారు. శరీరంపై గాయాలు ఉండడంతో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేశారు. శవపంచనామా నిమిత్తం మృతదేహాన్ని గూడూరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీంతో గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జూన్ 4 తర్వాత దేశానికి మంచి రోజులు వస్తాయి.

## రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజల అకాంక్ష.

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్.

మదనపల్లె జూన్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మరో మూడు రోజులలో భారతదేశానికి మంచి రోజులు రాబోతున్నాయని, చీకటి రోజులు కనుమరుగై కొత్త పాలన వస్తుందనే ఆశాభావాన్ని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ వ్యక్తం చేశారు. ఈనెల 4వ తేది దేశ ప్రధానమంత్రి ఎవరనేది స్పష్టంగా తెలుస్తుందని, కాంగ్రెస్ పార్టీ,మిత్ర పక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే ధీమాను వ్యక్తం చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ ఎస్.కె.బాషా, మీనా కుమారి,సోమశేఖర్, గుర్రంకొండ మండల అధ్యక్షులు సమీరుద్దీన్, అన్వర్,మహబూబ్ పీర్,మొహమ్మద్ అలీ, అల్లాబక్ష్,ఖాసీం,ఈశ్వరమ్మ,శరత్ కుమార్ రెడ్డి, నాగరాజు,మస్తాన్,షాజహాన్ బాషా,సయ్యద్,సోనూ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మారిన పరిస్థితులు ఇండియా కూటమికి అనుకూలంగా వున్నాయన్నారు.అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీతో సహా దాని మిత్రపక్షాలు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. శనివారం ఎగ్జిట్ పోల్స్ ఈ విషయాన్ని స్పష్టం చేస్తాయన్నారు. చీకటి రోజులు వెళ్ళి వెలుగులు విరజిమ్మే రోజులు వస్తాయని,రాహుల్ గాంధీనే ప్రధానమంత్రిని చేసుకోవాలని ప్రజలలో అత్యధికులు మద్దతుగా నిలబడ్డారన్నారు.10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని,పాలించే నైతికత ఆ పార్టీకి లేదని ప్రజలు





గుర్తించారన్నారు. రాహుల్ గాంధీపైన నమ్మకం,విశ్వాసం వ్యక్తం చేస్తూ ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని, ఈడిలు,దోపిడీలు లేని నిష్పక్షపాత పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ,ప్రాంతీయ పార్టీల ఇండియా కూటమి అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడ్డారని వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా డాక్టర్ ఎస్ కె. బాషా జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఎస్ రెడ్డీ సాహెబ్, మరియు పార్టీ శ్రేణులు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విశేషాలు పూజలు









నెల్లూరు జూన్ 01(తరణం బ్యూరో )సైదాపురంలోని పడమటి వీధిలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమజ్జయంతి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి.అనంతరం పల్లకీసేవ నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.భక్తులు విరివిగా పాల్గొని జయప్రదం చేశారు. ఉభయదాతలుగా తాళ్ళూరు మస్తానయ్య,గ్రామస్థులు వ్యవహరించారు.

# చేపల మార్కెట్లో అగ్ని ప్రమాదం..

## నాలుగు దుకాణాలు పూర్తిగా అగ్ని ఆహుతి..

## ఏడు లక్షలు నష్టం వాటిల్లింది.. బాధితులు

నెల్లూరు జూన్ 01(తరణం బ్యూరో )గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్డులో తాత్కాలిక చేపల మార్కెట్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 7 లక్షల రూపాయ మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్డులో తాత్కాలికంగా ఉన్న చేపల మార్కెట్లో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. మార్కెట్ లోని ఓ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి.వేసవి కాలం కావడంతో పక్క దుకాణాలకు కూడా మంటలు వ్యాపించాయి.ఈ మంటల్లో నాలుగు దుకాణాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దుకాణాల్లో ఉన్న చేపలు కాలిపోవడంతో సుమారు ఏడు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాదితులు వాపోయారు. సంఘటన తరువాత అగ్నిమాపక సిబ్బంది







అక్కడికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు.

# ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు









నెల్లూరు జూన్ 01(తరణం బ్యూరో )సైదాపురంలోని బస్టాండు సమీపంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహంవద్ద హనుమజ్జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా స్వామి వారికి హెూమాలు,అభిషేకాలు,పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయుడ్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నదాతగా మన్నెం శ్రీనివాసులు, అభిషేకాలకు పసుపులేటి మురళి,సుభాషిణి, హెూమాలు ఆలయ కమిటీ అద్వర్యంలో జరిగాయి.

# రెవెన్యూ రికార్డుల్నీ మార్చేస్తారు!

## ఏపీ గవర్నర్ కు లేఖ రాసిన ఈఏఎస్ శర్మ

(విశాఖపట్నం,జూన్ 1,తరణం ప్రతినిధి)పేదలకు అందాల్సిన అసైన్డ్ భూములు జీవో నంబర్ 596 ద్వారా ఆ భూములన్నీ పక్కదారి పడుతున్నాయని ఇంధనశాఖ కేంద్ర మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ వాపోయారు.ఈ మేరకు ఆయన శనివారం ఏపీ గవర్నర్కు ఓ లేఖ కూడా రాశారు.ఫ్రీహోల్డ్ పేరిట అధికార యంత్రాంగం థర్డ్ పర్సన్కు బదలాయిస్తున్నారనే వార్తలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.పేదలు వాటిని తమకు కావాల్సిన వారికి అమ్మేస్తున్నారన్న ప్రచారంపై ప్రభుత్వమే వాటిని తీసుకుని పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టొచ్చని, లేదంటే ఇతర పేదలకూ కేటాయించే అవకాశాల్ని పరిశీలించాలని శర్మ తన లేఖలో కోరారు.ప్రజల నమ్మకాన్ని,ల్యాండ్ రైట్ చట్టాన్నీ అపహాస్యం చేసేలా జీవో నంబర్ 596 ఉందని, పేదల్ని లక్షాధికారుల్ని చేసేందుకు కేటాయించే అసైన్డ్ భూముల్నీ ఇప్పుడు పెద్దలకు మాత్రమే వరంగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చట్టాల్లోని లోపాల్ని ఆసరాగా చేసుకుని లబ్దిదారుల్ని కబ్జా రాయుళ్లు మోసం చేసే అవకాశం ఉందని, కొన్నాళ్ల పాటు జీవో నంబర్ 596 అమలును పెండిరగ్లో



పెట్టాలని,అనర్హులూ లబ్దిదారులయ్యే ప్రమాదముందని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్కు రాసిన లేఖరలో ఈఏఎస్ శర్మ స్పష్టం చేశారు.

# గాలివీటి సురేంద్ర రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి.



రామపురం , జూన్ 1 తరణం విలేఖరిమండలములోని చిట్లూరు గ్రామమునకు చెందిన టీడీపీ నాయకుడు గాలివీటి సురేంద్ర రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు, స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి శనివారం ఉదయం సురేంద్ర రెడ్డిని పరామర్శించి,ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు,అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో సురేంద్ర రెడ్డి త్వరగా కోలుకుని ప్రజాసేవ కొరకు ప్రజల మధ్యకు రావాలని మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి ఆకాంక్షించారు....

# శ్రీ శ్రీ వర్ధంతి సందర్భంగా సాహితీ స్రవంతి ఆధ్వర్యంలోకవితలపోటి

### -సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ లెనిన్ ప్రసాద్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమారస్వామి

కడప, చిన్న చౌక్, జూన్ -01-(తరణం విలేఖరి)-శ్రీ శ్రీ వర్ధంతి సందర్భంగా సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో జూన్ 15న కవితల పోటీని నిర్వహిస్తున్నట్లు సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ లెనిన్ ప్రసాద్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమారస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కవితల పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. కడప నగరంలో ఉన్న యువతి యువకులంతా ఈ పోటీలో పాల్గొని జూన్ 15న జరిగే శ్రీశ్రీ సాహిత్య సమాలోచన కార్యక్రమంలో పాల్గొని బహుమతులను స్వీకరించాలని కోరుతున్నాము. ఈ పోటీకి సంబంధించిన వివరాలకోసం సాహితీ స్రవంతి కన్వీనర్ లెనిన్ ప్రసాద్ సెల్ నెంబర్-9490660424 ను, లేదా పిళ్ళా కుమారస్వామి సెల్ నంబరు -9490122229 ను సంప్రదించాలని తెలిపారు.

# రాజంపేటలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

### ఆలయాలకు పోటెత్తిన భక్తులు



రాజంపేట.జూన్.1 (తరణం ప్రతినిధి)రాజంపేటలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఆంజనేయస్వామి ఆలయాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఆంజనేయస్వామి ఆలయాల ప్రధానార్చకులు వేకువ జాము నుంచే ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేక అలంకరణలో కొలువుదిర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం సమయంలో తీర్థ అన్న ప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు ,ఆకు పూజ, వడమాల పూజ తదితర కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం మహిళలంతా కలిసి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.అనంతరం భక్తులందరికీ అల్పాహార అన్నప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని శివాలయం వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయం, సత్తెమ్మ బండ వద్ద ఉన్నటువంటి ఆంజనేయ స్వామి ఆలయం,మన్నూరు ఆంజనేయస్వామి ఆలయం, పోలి చెరువు కట్ట మీద ఉన్నటువంటి ఆంజనేయ స్వామి ఆలయం, గుండ్లూరు సాయిబాబా ఆలయంలోని ఆంజనేయస్వామి ఆలయం, రేణింతల ఆంజనేయస్వామి ఆలయం, ఊటుకూరు భువనగిరి పల్లె ,తాళ్లపాక, ఆకేపాడు తదితర గ్రామాల్లో ఉన్నటువంటి ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమజయంతి వేడుకలను ఆయా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులు ఐకమత్యంతో ఆంజనేయస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. దీంతో పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

# మజ్జి ప్రసాద్‌కు ఘనంగా పదవీ వీడ్కోలు

### ఆయన సేవల్ని కొనియాడిన సహచరులు



(విశాఖపట్నం.జూన్01,తరణం ప్రతినిధి)39ఏళ్లగా ప్రభుత్వానికి సేవలందించిన మజ్జి ప్రసాద్‌కు సహచరులంతా ఘనంగా వీడ్కోలు పలికారు.పబ్లిక్ హెల్త్ సర్కిల్ ఆవరణలో శుక్రవారం పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో తోటి ఉద్యోగులు,అధికారులు ఆయనకు పదవీ వీడ్కోలు పలికారు.తొలుత ప్రసాద్ దంపతులకు గజమాలతో సత్కరించి,శాలువా కప్పారు. విశాఖలోని ప్రజారోగ్య సాంకేతిక శాఖ సబ్ డివిజన్-1లో వర్క్ ఇన్‌స్పెక్టర్ గ్రేడ్4గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి ఉత్తరాంధ్ర జిల్లాల్లోని వివిధ పదోన్నతులు పొందిన ఆయన చివరిగా పబ్లిక్ హెల్త్ సర్కిల్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ చేశారని ఈ సందర్భంగా ప్రసాద్ సేవల్ని కొనియాడారు.ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో విరిసిల్లాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగ ఎస్ఈ గణపతి రావు,ఈఈలు కామేశ్వరరావు,సుగుణాకర రావు, రామకృష్ణా రావు, మహేష్,నర్సింగ రావు, అసోసియేషన్ సభ్యులు గురప్ప, సత్యనారాయణ, సన్నీ, కార్యాలయ సిబ్బంది, డీఈఈ,ఏఈ,గుమాస్తాలు, కుటుంబ సభ్యులు హాజరై ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మాలి.





కమలాపురం, జూన్ 1(తరణం విలేఖరి) కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని వల్లూరు,ఎర్రగుంట్ల, కమలాపురం మండలాల ఎరువులు,విత్తనాల, పురుగుమందుల డీలర్లకు శనివారం సహాయ వ్యవసాయ సంచాలకులు, కమలాపురం ఏవీ. నరసింహారెడ్డి డీలర్స్ కి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఎరువులు పురుగుమందులు విత్తనాల చట్టం కు లోబడి వ్యాపారం చేయవలసిందిగా డీలర్లకు తెలియజేయడమైనది యూరియా ఎమ్మార్పీధర కంటే ఎక్కువగా అమ్మ రాదని తెలిపారు.స్టాక్ రిజిస్టరు, బిల్ బుక్, స్టాక్ బోర్డు అందరూ తప్పనిసరిగా షాప్ నందు ఉంచుకోవాలి. అలాగే స్టాక్ రిజిస్టర్ కు ఎరువుల నిల్వలకు వ్యత్యాసం లేకుండా చూసుకోవాలి. పురుగు మందుల డీలర్లు కు ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన పురుగుమందులు మాత్రమే అమ్మాలని సూచించారు.అలాగే నిషేధించబడిన పురుగుమందులు అమ్మరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి కమలాపురం ఎర్రగుంట్ల వల్లూరు మండలాల డీలర్లు పాల్గొనడం జరిగినది.

# అసభ్య పదజాలంతో స్వీపర్లకు అవమానం.

### బస్టాండ్ మేనేజర్ రమణపై చర్యలు తీసుకోవాలి.
### డిపో మేనేజర్ కు వినతి.
### ఏఐటీయూసీ,స్వీపర్లు.



మదనపల్లి జూన్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న స్వీపర్లను అసభ్య పదజాలంతో అవమాన పరిచిన బస్టాండ్ మేనేజర్ రమణపై చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ నాయకులు మురళి, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ముభారక్, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల లు డిమాండ్ చేశారు. బస్టాండ్ మేనేజర్ రమణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మదనపల్లి ఆర్టీసీ వన్ డిపో మేనేజర్ వెంకటరమణా రెడ్డి కి ఏఐటీయూసీ నాయకులు, స్వీపర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పగలు రాత్రి అతి తక్కువ వేతనంతో బస్టాండ్ ను శుభ్రం చేస్తున్న స్వీపర్లను బస్టాండ్ మేనేజర్ చులకనగా చూస్తూ వారి వ్యక్తి గతంగా మాట్లాడుతూ, లీవులు అడిగితే మహిళలని చూడకుండా అసభ్య పదజాలంతో మాట్లాడి బస్టాండ్ లో ప్రజల ముందు అవమానం పరుస్తున్నాడని ఆరోపించారు. గతంలో కూడా బస్టాండ్ మేనేజర్ రమణ ప్రవర్తన పై డిపో మేనేజర్ కు చెప్పడం జరిగిందని ఆయనలో ఏమాత్రం మార్పు రాలేదని తక్షణమే అతనిపై చట్టరిత్య చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. స్వీపర్లకు నెలలో నాలుగు లీవులు ఇవ్వాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేసి స్వీపర్లను ఆప్కాస్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ నాయకులు దేవా, ఏఐటీయూసీ నాయకులు మురళి బస్టాండ్ స్వీపర్లు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధ లతో హనుమాన్ జయంతి వేడుకలు.

### ఆంజనేయ స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు.



మదనపల్లె జూన్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లె పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం ఉదయం నుండి స్వామివారిని దర్శించుకోవడానికి ఆంజనేయస్వామి ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. మండలంలోని అన్ని ఆలయాల వద్ద పండుగ వాతావరణం సంతరించుకుంది. విద్యుత్ దీప అలంకరణ, పుష్ప అలంకరణలతో ఆంజనేయ స్వామి ఆలయాలు శోభాయ మానంగా వెలిగి పోతున్నాయి. ముఖ్యంగా నీరుగట్టువారి పల్లె, చౌడేశ్వరీ సర్కిల్ వద్ద గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా స్వామి వారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు.అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ గావించారు.అదేవిధంగా స్వామి వారి ఊరేగింపు కన్నుల పండుగలా సాగింది. ఖాద్రి కళా విభావరి ఆర్కెస్ట్రా, గిరిగిల నృత్యం, బళ్లారి డ్రమ్స్, బ్యాండ్ సెట్ తదితర వాయిద్యాల నడుమ పురవీధుల్లో స్వామివారు విహరించారు.ఆలయ అలంకరణ,అన్నదానం ఇతర కార్యక్రమాలకు సహకరించిన ఇతలను ప్రత్యేకంగా సన్మానించి, స్వామి వారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. పట్టణంలోని ప్రముఖులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. స్వామివారి దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని వసతులు కల్పించారు.

02.06_Thur-Tharanam 1-8.qxd 6/1/2024 8:00 PM Page 5



# శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి స్వర్ణ కిరీటంను బహుకరించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, జూన్ 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి స్వర్ణ కిరీటంను బహుకరించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వారి సతీమణి శ్యామల దేవి, కుమారుడు పృథ్వి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ..శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి స్వర్ణ కిరీటంను మా కుటుంబ సభ్యుల మధ్య బహుకరించడం చాలా సంతోషంగా ఉంది అని, స్వామి వారి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండలని కోరుకున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, యశవంత్, వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ



కమిటీ సభ్యులు సుభాష్ , రాంగోపాల్, సుబ్బారాయుడు, అశోక్, కుమార్, గుప్తా, నాగేశ్వరరావు, శ్రీకాంత్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రావాలని కోరుకుంటున్న..రఘునాథ్ యాదవ్




శేరిలింగంపల్లి, జూన్ 01 (తరణం ప్రతినిధి): సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జూన్ 2వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ విచ్చేస్తున్న సందర్భంగా స్వాగతం సుస్వాగతం తెలుపుతు, రాష్ట్ర ప్రజలందరూ కార్యక్రమానికి విచ్చేసి మన తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన సోనియ గాంధీ ప్రసంగాన్ని వీక్షించ వలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేసిన సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఖమ్మం, పాలేరు ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏం రఘునాథ్ యాదవ్.

## ఆచార్య దార్లకు దళిత విద్యార్థి సంఘం సన్మానం



శేరిలింగంపల్లి, జూన్ 01 (తరణం ప్రతినిధి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖలో గత మూడేళ్లుగా అధ్యక్ష బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా హెచ్ సియు దళిత విద్యార్థి సంఘం (డిఎస్ యు) శనివారం ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ని ఘనంగా సత్కరించారు. నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉండడంతో పాటు, పరిశోధకులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారని సభకు అధ్యక్షత వహించిన డిఎస్ యు అధ్యక్షులు సిలపాక వెంకటాద్రి అన్నారు. ఒకవైపు అధ్యక్ష బాధ్యతలతో పాటు విద్యార్థులకు అందుబాటులో ఉంటూనే నిత్యం తన రచనలను కొనసాగించిన ఆచార్య దార్ల పరిశోధక విద్యార్థులకు ఆదర్శనీయులని కన్వీనర్ వేణు వ్యాఖ్యానించారు. పరిశోధకులు విద్యార్థుల సమస్యలను కూడా తెలిసి వారిని ఇబ్బంది పెట్టకుండా పోటీ పరీక్షలకు తయారవుతున్నా పరిశోధనలు మాత్రం పూర్తి చేయాలని ప్రోత్సాహించేలా చేసే సహృదయశీలి దార్ల వెంకటేశ్వరరావు అని ప్రధాన కార్యదర్శి ఈర్ల కమలాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.యు సభ్యులు రమేష్, పురుషోత్తం, రానా, భాస్కర్, బిరున్, కుమార్ రాజా, కిరణ్, నాగరాజు, మౌనిక, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ జన్మత్సవ వేడుకల్లో పాల్గొన్న చేర్మెన్ రాజూరా సత్యం



ఖానాపూర్ జూన్ 1(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర కాలనీలో ఉన్న హనుమాన్ ఆలయంలో హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్ నాయకులు పరిమి సురేష్ రోహిదాస్ తదితరులు ఉన్నారు

## నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ముస్తాబైన నిర్మల్ కలెక్టరేట్



నిర్మల్ జూన్ 1(తరణం బ్యూరో ) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేడు ఆదివారం జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబయిన కలెక్టరేట్ ప్రాంగణం. ఈ సందర్భంగా ఆయా శాఖల శకటాలు ప్రతివ పురస్కారాలు తెలంగాణ గీతం తదితర కార్యక్రమాలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తారు దీనికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘవాన్ దగ్గరవుంది కార్యక్రమం నిర్వహించగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల శాంతిభద్రత పర్యవేక్షణ జరిగింది

## ఈ వి ఎం గోదాం పారశీలన



నిర్మల్ జూన్ 1(తరణం బ్యూరో )శనివారం నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు తెరిచి ఈవీఎం లను పరిశీలించారు. నిరంతరం పటిష్ట భద్రతను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్ రెడ్డి, గాజుల రవి, గంద్రత్ రమేష్ లు, రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాజి అధ్యక్షులు కోమిరిశెట్టి మణిక్యరావు రెండవ వర్ధంతి



శేరిలింగంపల్లి, జూన్ 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమ్మిరిశెట్టి సాయిబాబా బాబాయ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ కొమిరిశెట్టి మాణిక్ రావు ద్వితీయ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాజాగూడ గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు శాఖ నూతన అధ్యక్షులుగా..ఆచార్య పిల్లలమర్రి



శేరిలింగంపల్లి, జూన్ 01 (తరణం ప్రతినిధి): హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నూతన అధ్యక్షులుగా ఆచార్య పిల్లలమర్రి రాములు శనివారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు శాఖ అధ్యక్షులుగా ఉన్న ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు నుండి ఈ బాధ్యతలను స్వీకరించారు. ఈ పదవిలో ఆచార్య పిల్లలమర్రి రాములు మూడేళ్లపాటు కొనసాగుతారు. తమకు బాధ్యతలు అప్పగించిన విశ్వవిద్యాలయ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ అధ్యాపక వర్గమంతా నూతన శాఖ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటిస్ ఆచార్య జంధ్యాల ప్రభాకరరావు, పూర్వ శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్యులు ఎం.గోనానాయక్, డి.విజయలక్ష్మి, వంగరి త్రివేణి, భూక్యా తిరుపతి, బాణాల భుజంగరెడ్డి, పి.విజయ్ కుమార్, బాశెట్టి లత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు పరీక్షలకు అనిల్ కుమార్ ను స్వాధించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వాన్



నిర్మల్ జూన్ 1(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా లో శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో నిర్మల్, ముధోల్, ఖానాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్ ల ఓట్ల లెక్కింపు పరిశీలకులు అనిల్ కుమార్ పాండే కు పుష్పగుచ్చం, నిర్మల్ కొయ్యబొమ్మను అందించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్స్వాగతం పలికారు అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహణ, వివిధ అంశాలపై ఆయన కలెక్టర్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలు రెడీ

### వ్యవసాయశాఖ వెల్లడి
### రైతు ఆందోళన వద్దు

ఖానాపూర్ జూన్ 1(తరణం బ్యూరో )జీలుగ విత్తనాల ఖానాపూర్ సత్తనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములో 2 లారీలు అందుబాటులో ఉన్నాయని రైతులు తొందర పడకుండ సోమవారం రోజు తీసుకోలన్నారు

02.06_Thur-Tharanam 1-8.qxd 6/1/2024 8:00 PM Page 6



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జర్నలిస్టులను గుర్తించాలి

**-డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్టులను గుర్తించని ఎడల మరో ఉద్యమం చేపడతాం**

**-డి.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్**



హైదరాబాద్ జూన్ 01 (తరణం బ్యూరో)ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని డి.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు అని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులువ్యాపారస్తులు కవులు కళాకారులు రచయితలు ఇలా సబండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర మాటలకు అందనిది అన్నారు. రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులు అయినా సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు మర్చిపోవద్దు అని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి ధరించాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలైనా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు మాత్రం ఏమీ మారలేదు అని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ చేపడతామని తెలిపారు. ఇందు కోసం జర్నలిస్టులు అందరూ సంఘాలకు అతీతంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# ఖానాపూర్ లో కెనరా బ్యాంకుప్రారంభం



ఖానాపూర్ జూన్ 1(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో కెనరా బ్యాంక్ ను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యంప్రారంభం చేశారు ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ మండల అధ్యక్షులు దోనికెని దయానంద్ కౌన్సిలర్ నాయకులు నాయిని సంతోష్ పరిమి సురేష్ షబ్బీర్ పాషా తోట సత్యం తదితరులు పాల్గొన్నారువ్యాపార పరంగా మరింత అభివృద్ధి కి బ్యాంక్ ఉన్నత అధికారులు సహకరించాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ఇజ్రాయిల్ దాడిలను ఖండించిన సిపిఎం

**-జిల్లా నాయకులు అబ్దుల్ సత్తార్,ఎం బాలు**



హైదరాబాద్ జూన్ 01 (తరణం బ్యూరో)సిపిఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలస్తీనా పై జరుగుతున్న ఇజ్రాయిల్ దాడిలను ఖండిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు అబ్దుల్ సత్తార్,ఎం బాలు మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనా పైచేస్తున్న దాడులు అత్యంత దుర్మార్గం, హీనమైనవిగా అభివర్ణించారు.మానవత్వం ఉన్న ఏ మనిషి ఇలాంటి దాడులు స్కూళ్లపై, ఆసుపత్రులపై ఏ ప్రభుత్వం ఇలాంటి అరాచకాలకు పాల్పడదు అని అన్నారు. కానీ ఇజ్రాయిల్ ప్రభుత్వం దుర్మార్గంగా పిల్లలపై, మహిళలపై, వృద్ధులపై, నివాస ప్రాంతాలపై, బాంబులు కురిపిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు అని అన్నారు. ప్రపంచం లో ఏ మానవుడు ఇలాంటి అరాచకాల్ని క్షమించలేడు అని ఇది హృదయ బాధాకరమైన విషయం ప్రపంచం చూస్తూ ఉంది అని ఇప్పటికైనా ఈ దాడుల్ని ఆపాలని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది అని అన్నారు. ఇప్పటివరకు 36 వేలకు పైగా పాలస్తీనా ప్రజలను పొట్టను పెట్టుకోవడం ఏ యుద్ధ రీతి ఏం జరుగుతున్నదో అర్థం కావడం లేదు,వేలాది మంది క్షతగాత్రులు అయ్యారు, ఆహారం లేక కనీసం మంచినీళ్లు లేక విలవిల్లాడుతున్నారు అని అన్నారు.దుర్మార్గంగా వ్యవహరిస్తున్న నేత నాయహని ప్రపంచం కోర్టుకు ముందుకు ఎందుకు తేవడం లేదని అన్నారు . ప్రపంచం స్పందించి ఇజ్రాయిల్ ప్రభుత్వాన్ని అరికట్టడానికి కార్యాచరణ చేపట్టి, ముద్దాయిగా నిలబెట్టాలని తక్షణమే ఈ దాడులను ఆపాలని, మానవత్వాన్ని కాపాడాలని సిపిఎం పార్టీ కోరుకుంటున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. విటల్, ఎం.మీనా, పి . నాగేశ్వర్, అబ్దుల్ సత్తార్, పి.బాలు, ఎం.శ్రావణ్ కుమార్, మహేష్ దుర్గే, గులాంనసీర్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్. కొండయ్య





రాయచోటి జూన్01 తరణం ప్రతినిధి గుర్రంకొండ మండల పరిధిలో తరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి రికార్డును పరిశీలించి డ్రగ్స్ స్టోర్, ఇంజక్షన్ గది, లేబర్ రూమ్ పరిశీలించి డాక్టర్ గారికి పలు సూచనలు చేశారు, ఇందులో ముఖ్యంగా హాస్పిటల్ నందు గర్భవతులు డెలివరీ అయ్యేట్టుగా చూసుకోవాలని గర్భవతుల లైన్ లిస్టు ని పలు రికార్డులను పరిశీలించి ప్రతి నెల అయిదు డెలివరీ లు పీహెచ్ సి నందు జరగాలని,ల్యాబ్ నందు పరీక్షల్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఫీల్డ్ నందు ఏఎన్ఎం, ఆశ,ఎమ్మెల్ హెచ్ పి లు వ్యాక్సిన్ మీద అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొండయ్య గారు తెలిపారు.టి.బి.(క్షయ)ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగ%శీ%లో ప్రతి ఒక్క ఆశ నెలకి 15 మంది క్షయ అనుమానితులని పరీక్షల కి పంపాలని తెలిపారు. ప్రతి గురువారం 18 ఏళ్లు దాటిన వారిని గుర్తించి వారికి మరియు మధుమేహ వ్యాధిగ్రస్తులకి, ధూమపానం చేయువారికి, టీబి మందులు వాడి తగ్గిన వారికి, టిబి వ్యాధి కుటుంబ సభ్యులకి, 60 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికి మరియు బాడి మాస్ ఇండెక్స్ 18 లోపు ఉన్నవారికి బీసీజి టీకాను ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ ప్రతి గురువారం గ్రామంలో ఉన్న హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లో ఉచిత టీకా వినియోగించుకొని టీబీ రహిత భారత దేశంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తరిగొండ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సులక్షణ, గారు, టీబీ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ నాగిరెడ్డి, సూపర్వైజర్స్ మద్దమ్మ, మాధవిలత, స్టాఫ్ నర్స్ గీత, ఫార్మాసిస్ట్ భాలాజీ, ల్యాబ్ టెక్నీషియన్ నాగరత్న, యమ్ ఎల్ హెచ్ పి ప్రత్యూష, ఏఎన

# ఎన్నికల కౌంటింగ్ లో ఎలాంటి హింసకు తావివ్వరాదు

**శాంతిభద్రతలను కాపాడాలి**

**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్**





అన్నమయ్య జూన్ 1( తరణంబ్యూరో) ఎన్నికల కౌంటింగ్ లో ఎలాంటి హింసకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి కావాలనిజిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు శాంతి భద్రతల పరిరక్షణపై రిటర్నింగ్ అధికారులు, డీఎస్పీలతో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ.... జూన్ 4వ తేదీ జరిగే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎంతమందిపై బైండోవర్ కేసులు విధించారు, రౌడీ షీటర్ల పై ఎలాంటి చర్యలు చేపట్టారు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డీఎస్పీలను అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రౌడీ షీటర్ల పై బైండోవర్ కేసులు విధించి ఎక్కడ కూడా హింసాత్మక చర్యలు జరగకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నేడు ఎగ్జిట్ పోల్ వెలువడనున్న నేపథ్యంలో అక్కడక్కడ గొడవలు జరిగే అవకాశం ఉన్నందున పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండి శాంతిభద్రతలను కాపాడాలన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు అవుతోందని, ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.133 సెక్షన్ కింద రాళ్లు, రప్పలు, కర్రలు లాంటి ఇతరులకు హాని కలిగించేవి ఎవరూ పెట్టుకోకూడదన్నారు. ఫైర్ క్రాకర్స్ ను పూర్తిగా నిషేధించాలని అమ్మిన కొన్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోల్ బంకులందు డీజిల్, పెట్రోల్, బాటిళ్లకు పట్టకుండా పెట్రోల్ బంక్ యజమానులకు కఠినమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఎవరూ ప్రవర్తించరాదన్నారు. ఎన్నికల కౌంటింగ్ లో ఎలాంటి హింసకు తావివ్వరాదని ఎవరైనా ఎటువంటి హింస సృష్టించినా, సృష్టించాలని చూసినా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. లా అండ్ ఆర్డర్ ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవడానికి వీలు లేదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ అత్యంత ముఖ్యమైనదని, ఇందుకోసం పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, ప్రజా తీర్పును ఖచ్చితంగా స్వాగతించాలని, ఈ విషయం ప్రతి ఒక్కరూ గుర్తించి ఎటువంటి గొడవలు జరగకుండా సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్వోలు, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం సబ్ జైలు, ప్రొద్దుటూరు సబ్ జైలు విజిట్

కడప, జూన్ 1 (తరణం ప్రతినిధి ) జాతీయ న్యాయసవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వారు "కమలాపురం సబ్ జైలు ను మరియు ప్రొద్దుటూరు సబ్ జైలు ను విజిట్ చేశారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వసతి గదులను, వంటగదిని, టాయిలెట్స్ లను, రిజిస్టర్లను పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కమలాపురం, ప్రొద్దుటూరు సబ్ జైల్ సూపరింటెండెంట్ లు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

02.06_Thur-Tharanam 1-8.qxd 6/1/2024 8:00 PM Page 7



# ఘనంగా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎస్.కె.బాషా జన్మదిన వేడుకలు.

## ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో సంబరాలు.





మదనపల్లె జూన్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్.కె.బాషా జన్మదిన వేడుకలు శనివారం మదనపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,పూలమాలతో ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో డాక్టర్ ఎస్.కే.బాషా పాత్ర అమోఘమన్నారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఆయనను మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిందన్నారు.ఆ పదవికి ఆయన వన్నె తీసుకొచ్చారని కొనియాడారు.అంతేకాకుండా కవిగా తన గళంతో ప్రజలను మంత్రముగ్ధులను చేశారని కితాబునిచ్చారు. ఆయన రచించిన నాత్ గ్రంథం ఎంతో ప్రాచుర్యం పొందిందని గుర్తు చేశారు.నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న డాక్టర్ ఎస్.కే.బాషా భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఆయన మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం డాక్టర్ ఎస్.కే.బాషా మాట్లాడుతూ తనకు చిన్నతనం నుండి కాంగ్రెస్ పార్టీ అంతే ఎంతో అభిమానమన్నారు.పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.రెడ్డి సాహెబ్ సహకారం మరువలేనిదన్నారు.తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.అందరి ఆదరాభిమానాలు భవిష్యత్తులోను ఇలానే కొనసాగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మీనాకుమారి,సోమశేఖర్,గుర్రంకొండ మండల అధ్యక్షులు సమీరుద్దీన్, అన్వర్,మహబూబ్ పీర్,మొహమ్మద్ అలీ, అల్లాబక్ష్,ఖాసీం,ఈశ్వరమ్మ,శరత్ కుమార్ రెడ్డి, నాగరాజు,మస్తాన్,షాజహాన్ బాషా,సయ్యద్,సోనూ తదితరులు పాల్గొన్నారు.

# ఫీ “జులుం” అరికట్టడంలో విద్యాశాఖ విఫలం

**-విద్యను వ్యాపారంగా మార్చిన చైతన్య, నారాయణ**

**-జీవో నెంబర్ 1,42 ప్రతి పాఠశాలలో అమలుకు చర్యలు చేపట్టాలి**

**-జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి ఎం ఓబులేసు యాదవ్.**



కడప, చిన్న చౌక్, జూన్ -01-(తరణం విలేఖరి)-అక్షరాలపై లక్షల వ్యాపారంచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టానికి తూట్లుపొడుఇస్తున్నప్పటికి వారిచ్చే కాసులకు విద్యాశాఖ అధికారులు అమ్ముడుపోయి నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారని జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ మండిపడ్డారు. గ్రేటర్ రాయలసీమ విద్యార్థి, యువజన సమైక్య కార్యాలయంలో జి ఆర్ ఎస్ వై ఎఫ్ ఆధ్వర్యంలో జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సిద్ధిక్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం రౌండ్ టేబుల్ సమావేశంలో ఓబులేసు యాదవ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బాబు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏటూరు లోకేష్, పి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ధారా గోపి, పి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపి నాగేంద్ర,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం.సూర్య వంశీ యాదవ్ లు, ఆర్ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కె భాస్కర్, జి ఆర్ ఎస్ వై ఎఫ్ జిల్లాకార్యదర్శి పవన్ కుమార్ లు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంచేశాయని తెలిపారు.అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్నప్పటికి,యాజమాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగతొక్కి తమ విద్యాసంస్థల పేర్లతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను అమ్మకానికి పెట్టినా వారు పట్టించుకోవడం లేదన్నారు.ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరంచేస్తున్నాయని వారు తెలిపారు.కార్పొరేట్ యాజమాన్యం విద్యాసంవత్సరం ప్రారంభం కాకమునపే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడురం అన్నారు. ఫీజునియంత్రణ చేయడంలో విద్యాశాఖ విఫలం అయిందన్నారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జీవో నెంబర్ 42 ఒక పక్కన చెబుతూఉన్నా ఆ నిబంధనకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని తెలిపారు. యాజమాన్యం 1-1-1994 జీవో నెంబర్ 1 ప్రకారం పాఠశాల యాజమాన్యం ఐదు శాతంలాభాలు మాత్రమే ఆశించి 50శాతం ఉపాధ్యాయులకు వేతనాలుగా ఇవ్వాలని, జీవో నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అడ్మిషన్ సమయంలో ఒక్కో విద్యార్థినుండి డొనేషన్ పేరున 3500 నుంచి 6000 వరకు వసూలు చేస్తున్నారన్నారు. ఎల్కేజీ విద్యార్థికి 31,000 ఫీజు వసూలుచేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజులరూపంలో జలగల్లా పీలుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బాత్రూంలను తలపించే తరగతిగదులు, అర్హతలేని ఉపాధ్యాయులతో నాణ్యమైనవిద్య అందడం సాధ్యమా అని వారు ప్రశ్నించారు. ఫీజు స్ట్రక్చర్ ను నోటీసుబోర్డులో డిస్ప్లే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నేతలు సురేంద్ర, పవన్, కుమార్ తదితరులు పాల్గొన్నారురౌండ్ టేబుల్ సమావేశంలోని నిర్ణయాలు 1. ఈనెల 6వ తేదీ డీఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన. 2. 8వ తేదీ ఆర్ ఐ ఓ కార్యాలయంవద్ద ఆందోళన. 3.10న ఆర్జెడి కార్యాలయంవద్ద ఆందోళన. 4.12న కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహారదీక్ష.

# పాఠశాల నిర్వహణ గ్రాంట్ ను సకాలంలో చెల్లించాలి.

**ఏపీ యు ఎస్**




లక్కిరెడ్డిపల్లి, జూన్ 1 తరణం విలేఖరి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా శాఖ అభ్యాస వర్గ కార్యక్రమం ఈరోజున రాయచోటిలోని స్థానిక వైవి నాగిరెడ్డి డిగ్రీ కళాశాల యందు జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పాఠశాల నిర్వహణ గ్రాండ్ ను విడుదల చేయకపోవడం వల్ల పాఠశాల నిర్వహణ చాలా కష్టతరంగా మారిందని తద్వారా నాణ్యమైన విద్య విద్యార్థులు అందడానికి ప్రభుత్వం ఆశించిన రీతిలో అందదని అన్నారు కావున వెంటనే గత రెండు సంవత్సరాల బకాయిలను అదే విధంగా రాబోయే విద్యా సంవత్సరం యొక్క గ్రాంట్ ను విడుదల చేసి పాఠశాలల సజావుగా జరిగే లాగున ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు పరశురాంమరియు జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు మాట్లాడుతూపాఠ్యపుస్తకాలను సకాలంలో పాఠశాల స్థాయికి చేరే లా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. నాగేశ్వరరావు మరియు దివాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి కె రమణారెడ్డి మాట్లాడుతూ పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ పెండింగ్లో ఉన్న అమౌంట్ను వెంటనే క్లియర్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి బాలాజీ,జిల్లా కోశాధికారి శివశంకర్ జిల్లా మీడియా ఇన్చార్జ్ కే వెంకటేశ్వర్లు జిల్లా కార్యాలయ ప్రముఖ ఏ .రెడ్డి ప్రసాద్, జిల్లా మహిళా కన్వీనర్ సుశీల జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవేణి, కవిత, సేవా కన్వీనర్ ఎం మల్లయ్య మరియు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కమలాపురం జూన్ 1 (తరణం విలేకరి) అమలాపురంమండల పరిధిలోని పెద్దచెప్పలి, జంబాపురం ,కమలాపురం గంగవరం ,సమ్మటూరు గ్రామాల పరిధిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయాలలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు చేసిఅలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు హనుమాన్ జయం తిసందర్భంగా భక్తులతో ఆలయాలు కోలాహలంగా ఉన్నాయి. సమ్మటూరుగ్రామ సమీపంలో వెలసిన కుంట ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుంచి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు స్వామివారి దర్శించుకుని తమ మొక్కలు చెల్లించుకుని ప్రత్యేకపూజలు చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు నగర పంచాయతీ పరిధిలోని స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇక్కడ కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు .టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు నగర పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణ వీధిలో వెలసిన పిచ్చ ఆంజనేయ స్వామి దేవాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్త కృష్ణ చైతన్య రెడ్డి గెలుపుకై టిడిపి నాయకులు పాలగిరి సుబ్బారెడ్డి ఆయన సతీమణి మంజులా దేవి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేయించారు అనంతరం వారు మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణ చైతన్య రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా అత్యధిక మెజార్టీ గెలిపించాలని స్వామివారి కోరుకున్నామన్నారు ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ఆయన ఎమ్మెల్యేగా అసెంబ్లీ అడుగు పెడతారని వారు తెలిపారు అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు

# కౌంటింగ్ రోజు ఎన్నికల సిబ్బంది కీలక పాత్ర పోషించాలి

**రాజంపేట ఆర్వో టి. మోహన్ రావు.**




రాజంపేట.జూన్.1 (తరణం ప్రతినిధి)సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఈ నెల నాలుగో తేదీ రాయచోటి సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న కౌంటింగ్ లో మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు కీలకపాత్ర పోషించాలని రాజంపేట ఆర్వో టి. మోహన్ రావు స్థానిక ఆర్డిఓ కార్యాలయ స్వభావంలో రాజంపేట 125, కోడూరు 127, అసెంబ్లీ నియోజవర్గాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల రోజు పాటించవలసిన నిబంధనల పై అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కౌంటింగ్ సిబ్బంది అయిన,మైక్రో అబ్జర్వర్లుగా నియమింపబడిన వారికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఫలితాల రోజున పాటించవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మోహన్ రావు, రైల్వేకోడూరు రిటర్నింగ్ అధికారిణి మాట్లాడుతూ కౌంటింగ్ సమయం నందు కౌంటింగ్ సూపర్వైజర్, అసిస్టెంట్స్ ,మైక్రో అబ్జర్వర్ లు ఇలాంటి అపోహలకు తావివ్వకుండా పకడ్బందీగా ఎన్నికల ఫలితాల విధులను నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా మైక్రో అబ్జర్వర్ ' కిరోల్ ' లాగా వ్యవహరించవలసి ఉంటుందని పేర్కొన్నారు. అందరూ కూడా అరగంట ముందుగానే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

# ఎర్రగుడిపాడు లో ఘనంగా హనుమాన్ జయంతి

**వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం**

**నిర్వహించిన గ్రామస్తులు**

**కోలాటం లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు.**



కమలాపురం జూన్ 1(తరణం విలేకరి)కమలాపురం మండలం ఎర్రగుడిపాడు గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా పందిళ్ళపల్లి ఎర్రగుడిపాడు గ్రామాల మధ్యన ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో భక్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వచ్చిన వారికి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం హోమాలు పూజలతో పాటు కోలాటం లాంటి సాంస్కృతిక కార్యక్రమాలను కమిటీ సభ్యులు నిర్వహించారు. హనుమాన్ జయంతి వేడుకలకు స్థానిక ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు

02.06_Thur-Tharanam 1-8.qxd 6/1/2024 8:00 PM Page 8



# మూడంచెల భద్రతతో కౌంటింగ్ ఏర్పాట్లు

### -జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తో కలిసి.. కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు






కడప, జూన్ 1 (తరణం బ్యూరో) : పటిష్టమైన భద్రతా బలగాల మధ్య.. కౌంటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.శనివారం కడప రిమ్స్ సమీపంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, నగర కమిషన్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. కౌంటింగ్ కేంద్రంలో ఏయే ఫ్లోర్లలో ఏయే నియోజకవర్గ కౌంటింగ్ టేబుళ్లు, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్ రూమ్, మీడియా కేంద్రం తదితరాల ఏర్పాటు స్థలాలను, సూచిక బోర్డులు ఏర్పాటు, కౌంటింగ్ హాలు లోకి ప్రవేశించేందుకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు విడివిడిగా బారికేడింగ్ ఏర్పాటు తదితరాలను పరిశీలించి.. సంబంధిత నోడల్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపు సజావుగా, సౌకర్యవంతంగా జరిగేలా సెటప్ చేయడం జరిగిందన్నారు. ఏ చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సుధాకర్, అడిషనల్ ఎస్పీ కృష్ణారావు, కడప రిటర్నింగ్ అధికారి మధుసూదన్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య ఈఈఈ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



రాజంపేట.జూన్.1 (తరణం ప్రతినిధి) అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న పాపుగారి భాస్కర ప్రసాద్ కి జె.ఎన్.టి.యు, అనంతపురం వారిచే పీ.హెచ్.డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్ట్రుమెంట్ ఆఫ్ డైనమిక్ బిహేవియర్ ఆఫ్ సింగిల్ పేజ్ ఇండక్షన్ మోటార్ విత్ రెనివబుల్ ఎనర్జీ సోర్సస్ ఫెడ్ రీబూస్ట్ కన్వర్టర్ విత్ డిఫ్రంట్ కంట్రోలర్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం జరిగిందని, డాక్టర్ ఎం పద్మలలిత, ఈఈఈ విభాగాధిపతి, అన్నమాచార్య ఇంనీరింగ్ కళాశాల మరియు డాక్టర్ పి సుజాత, ప్రొఫెసర్, డైరెక్టర్ ఫారెన్ అఫేర్స్ అండ్ అలమ్నీ మేటర్స్, జే.ఎన్.టీ.యు అనంతపురం వారి ఆధ్వర్యంలో ఈ పీహెచ్.డీ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. వీరి పరిశోధన వల్ల పవన మరియు సౌర విద్యుత్ ను లోడ్ కు ఏ విదంగా కంట్రోల్ చేయాలో తెలుసుకోవచ్చని డాక్టరేట్ పొందిన పాపుగారి భాస్కర ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ సి. రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటీ వ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, అధ్యాపక బృందం భాస్కర ప్రసాద్ ను అభినందించారు.

# 185 మంది పోలింగ్ సిబ్బందికి రెండు ఇంక్రిమెంట్లు కట్

### -జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, మే 01( తరణం బ్యూరో)ఎన్నికల పోలింగ్ విధుల్లో అలసత్వం వహించిన 185 మంది పోలింగ్ సిబ్బందికి రెండు ఇంక్రిమెంట్లను నిలుపుదల చేస్తున్నట్లు.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఎన్నికలు - 2024 కు సంబంధించి జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది.. మే 12, 13 తేదీల్లో పోలింగ్ విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించి ఎన్నికల ప్రక్రియ ఆలస్యానికి కారకులైన 185 మంది పోలింగ్ సిబ్బందికి ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 సెక్షన్ -134 ప్రకారం వారి రెండు ఇంక్రిమెంట్లను నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇంక్రిమెంట్ నిలిపివేయాలనుకోవడం అన్యాయం

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా



కడప జూన్ 1 (తరణం విలేకరి)మే 13, వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనని ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్లు కోత పెట్టడానికి సిద్ధపడటాన్ని తీవ్రంగావ్యతిరేకిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాళెం మహేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం సాయంత్రం పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేష్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా జరగటానికి ఉపాధ్యాయులంతా సమిష్టిగా పని చేశారని అధికారులు గుర్తించాలని కోరారు. గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల కంటే ఈ ఎన్నికలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించిన రెమ్యూనరేషన్ కూడా రకరకాలుగా చెల్లించారన్నారు. ఉపాధ్యాయులకు చెల్లించిన రెమ్యునరేషన్ తేడాలపై అధికారులు స్పందించలేదన్నారు. ఎన్నికల విధులకు హాజరు కాలేకపోయిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తమ ఆరోగ్య సమస్యలపై, ఇంట్లో తల్లిదండ్రుల ఆరోగ్య పరిస్థితులు అలాగే వారి పిల్లల ఆరోగ్య పరిస్థితుల కారణంగా హాజరు కాలేదని, వారికి ఇంక్రిమెంట్లు కట్ చేయాలని భావిస్తున్న అధికారుల వైఖరి సరికాదన్నారు. జిల్లాలోప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు రెండు రోజులు అహర్నిశలు పనిచేసి జయప్రదం చేశారన్నది వాస్తవం. వారందరికీ అభినందనలు తెలియజేయాల్సిన అధికారులు రకరకాల ఆరోగ్య సమస్యలపై పాల్గొనని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం కోసం సిద్ధపడటాన్ని విరమించుకోవాలని కోరారు. ఇది మొదటి తప్పుగా భావించి భవిష్యత్తులో పాల్గొనకపోతే తీవ్రమైన దండన ఉంటుందని హెచ్చరించలన్నారు. అందుకోసం అధికారులు సహృదయంతో వారిపై చర్యలు తీసుకోవటాన్ని విరమించుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, నాయకులు సుబ్బారావు, వీరనారాయణ, విశ్వనాథ్,గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# నారదాసు సుబ్బరాయుడు పదవి విరమణసన్మానం

### -మంగంపేట ఏపీఎండిసి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్

రైల్వే కోడూరు జూన్ 01 ( తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండిసి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ప్రధాన కార్యదర్శి నారదాసు సుబ్బరాయుడు చలానా పాయింట్ గ్రేడ్ 2 ఉద్యోగి పదవి విరమణ సందర్భంగ యూనియన్ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ గౌరవాధ్యక్షులు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జేఏసీ పోరాట కమిటీ కన్వీనర్ ఆర్ వెంకటేష్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బండారు భాస్కర్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జ్యోతి నాగరాజు పెంచలయ్య ఉదయ్ కుమార్ రాజు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్రి శంకరయ్య మావిళ్ళ రాధాకృష్ణ గునుపాటి కేశవులు గల్లా చలపతి మనోహర్ పోరాట కమిటీ నాయకులు గునిపాటిమని, హరి వర్మ, గుణపాటి రవి రాజారెడ్డి సుబ్బరాజు రమణ మావిళ్ళ శేఖర్ జయశ్రీ ధనలక్ష్మి, లతా మంగంపేట మైనింగ్ వర్కర్స్ యూనియన్ త్రివేణి నాయకులు పుల్లగంటి శ్రీనివాసులు విజయ్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నారదాసు సుబ్బరాయుడు 15 సంవత్సరాల క్రితం ఏపీఎండిసి సంస్థకు ఇల్లు భూమి ఇచ్చి త్యాగం చేశారని అవుట్సోర్స్ ఉద్యోగం ఇచ్చారు తక్కువ వేతనాలతో పనిచేసిన ఔట్సోర్స్ కార్మికులకు రిటైర్మెంట్ లేదని కానీ జేఏసీ పోరాట కమిటీ ఆధ్వర్యంలో పోరాటం చేసి సమాన పనికి సమాన వేతనం ఇప్పించడం జరిగిందన్నారు రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా 60 సంవత్సరాలకు రిటైర్మెంట్ చేయడం అన్యాయం అన్నారు మరో 20 సంవత్సరాలు సర్వీస్ ని కోల్పోయారని ఇటువంటి వారికి సంస్థ లో అన్యాయం జరిగిందని అటువంటి వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు, గ్రాడ్యుటి ఈ ఎల్ చట్ట ప్రకారం రావలసిన బెనిఫిట్స్ అందించాలన్నారు. సుబ్బరాయుడు సంస్థ, సంఘం కోసం బాగా పని చేశారని కొనియాడారు. రిటైర్మెంట్ ప్రతి ఉద్యోగికి తప్పదని అయితే ఆ సర్వీసులో ఉద్యోగులు కార్మికులకు ఏం చేసాము అన్నది మాత్రమే గుర్తుంటుందని తెలిపారు. అతని సేవ లు సిఐటియు కు అవసరం ఉందని తెలిపారు.

# హనుమాన్ ఆశీస్సులతో ప్రజలు సంతోషం గా జీవించాలి.

### ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా.



మదనపల్లె జూన్ 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మదనపల్లి పట్టణంలో ఆంజనేయ స్వామి ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల అభ్యర్థి మహమ్మద్ షాజహాన్ బాషా పాల్గొన్నారు. ఇందులో భాగంగా నీరుగట్టు వారిపల్లి,కాట్లాటపల్లి రోడ్డు నందు వెలసిన శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం తన చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి దర్శనం భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ నమ్మకానికి ప్రతిరూపమైన ఆంజనేయుడి జయంతిని అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఆదర్శవంతమైన పాలనకు శ్రీరాముడు ఆయనకు నమ్మిన బంటుగా హనుమంతుడి పాత్ర అమోఘమని వాల్మీకి రామాయణంలో రచించడాని గుర్తుచేశారు. ఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే పట్టణంలోని వరాల ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్,మోడెం సిద్ధప్ప,కమలామద్రి కృష్ణ,వెంకటనారాయణ,లక్ష్మీనారాయణ,రాటకొండ శ్రీనివాసులు నాయుడు, షంషీర్,నాగూర్ వలి,నాగరాజు,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),జీవీ నాయుడు, పూలకుంట్ల హరిబాబు మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.